# సంస్కృత
# న్యాయాలు - సూక్తులు



# సంస్కృత
# న్యాయాలు - సూక్తులు

✦ **అంకోలబీజన్యాయము**

నేలరాలిన ఊడుగ విత్తులు ఉఱుము వినబడగానే మరల ఆ చెట్టుకే అంటుకొనే రీతి

✦ **అంధపరంపరా**

విచక్షణలేకయే గ్రుడ్డిగా నమ్ముట

✦ **అగస్త్యభ్రాత**

1. అగస్త్యుని తోడబట్టినవాడు; 2. పనికిరానివాడు

✦ **అగ్ని వమ్రిన్యాయము**

అగ్గికి చెదలు పట్టవను రీతి

✦ **అగ్నివైద్య మతఃపరమ్**

అన్ని వైద్యములునైన పిమ్మట అగ్నివైద్యము (వాతలు పెట్టుట లేక దహనమె నర్చుట.)

✦ **అచల చలన్యాయము**

ఓడ మొ॥ ఎక్కిపోవు నపుడు కదలని తీరాదులు నడుచు చున్నట్టును, నడచుచన్న ఓడ నిలిచి నట్టును కనబడురీతి.

✦ **అజగరన్యాయము**

కొండచిలువ నిద్రపోవునట్లే ఉండి జంతువులను హఠాత్తుగా మ్రింగినరీతి. (కొండ చిలువ స్థూలశరీరమగుట వలన గదలక మెదలక ఒక్కచోబడి యుండును. చలనములేని దానిని మృతప్రాయముగా తలచి దగ్గఱకు జంతువులురాగా వాటిని పట్టి భక్షించును.)

✧ **అజాకృపాణీయ న్యాయము**

మేకవచ్చినది. హఠాత్తుగా మెడపై కత్తియును పడినది. అతర్కితోపనతమగు కీడును గూర్చి తెలుపుటకు దీనినుపయోగింతురు.

✧ **అజాగళస్తన న్యాయము**

మేక మెడక్రింద స్తనముల పుట్టుక నిష్ప్రయోజనము.

✧ **అజాగళ స్తనము**

మేక మెడక్రిందచన్నులు.

✧ **అజాపుత్రనామోత్కీర్తన న్యాయము**

పుట్టని బిడ్డలకు పేరు పెట్టినరీతి.

✧ **అణుకులాచల న్యాయము**

పరమాణు వునకును పర్వతమునకును చాలహెచ్చు తగ్గుండుననురీతి.

✧ **అతితృష్ణానకర్తవ్యా తృష్ణాంనైవ పరిత్యజేత్**

అతితృష్ణగూడదు. పూర్తిగా తృష్ణను విడువనుగూడదు.

✧ **అతిపరిచయ న్యాయము**

మిక్కిలి పరిచయము చేత మనుష్యునియందు అనాదరము కలుగును. (అతిపరిచయాదవజ్ఞా.)

✧ **అతివినయో ధూర్తలక్షణమ్**

అతిగా వినయము ప్రదర్శించుట ధూర్తుల లక్షణము.

✧ **అతివీర్యవతీవభేషజే బహురల్పీయసి దృశ్యతేగుణః**

అల్పవస్తువు నందును, మిక్కిలి వీర్యవంతమగు ఔషధము నందువలెనే పెద్దగుణము కానవచ్చును.

✧ **అతిసర్వత్ర గర్హ్యతే**

"అతి" ఎందును గర్హించబడును.

✧ **అతిసర్వత్రవర్జయేత్**

"అతి" ఎందును కూడదు.

✧ **అత్యుచ్ఛ్రయః పతన హేతుః**

పతనాంతాః సముచ్ఛ్రయాః పెరుగుట విఱుగుట కొఱకే.

✦ **అత్యుత్కటై : పుణ్యపాపైరిహైవ ఫలముచ్యతే**

పుణ్యపాపము అధికమగునేని వాని ఫలమిచ్చుటనే అనుభవించును.

✦ **అధికవృద్ధి న్యాయము**

వృద్ధిప్రయోజన న్యాయము, యథా. **అధికస్యాధికం ఫలమ్:** అధికపూజాదుల వలన అధికఫలమును గలుగును.

✦ **అనభ్యాసే విషంశాస్త్ర మజీర్ణే భోజనంవిషమ్**

అభ్యసింపనపుడు శాస్త్రము విష ప్రాయముగా ఉండును. జీర్ణముగా కున్నచో భోజనము విషప్రాయముగా ఉండును.

✦ **అనాధప్రేత సంస్కారాత్ కోటియజ్ఞ ఫలం లభేత్**

గతిలేని శవమును సంస్కరించుట వలన కోటి యజ్ఞములు చేసిన ఫలము లభించును.

✦ **అనాశావసిత దుఃఖితే మనసి సర్వమసహ్యమ్**

ఊఅట లేక మనసు బాధపడుతుంటే అంతా అసహ్యముగా తోచును.

✦ **అనాహూతోఽధ్వరంగచ్ఛేత్**

పిలువకున్నను యజ్ఞమునకుపో వలెను.(యజ్ఞమన్నచో దేవతల యాగమేకాక దేవోత్సవాదులని సామాన్యముగా గ్రహింపవలయును.)

✦ **అనుక్తమప్యూహతి పండితోజనః**

పండితుడు చెప్పని దానిని గూడ ఊహించును. ఇదియే పండిత పామర భేదము.

✦ **అన్యధా చింతితం కార్యం దైవమన్యత్ర చింతయేత్**

తానొకటి తలచిన దైవమొకటి తలచును.

✦ **అన్యద్భుక్త మన్యద్వాంతమ్**

తిన్నది ఒకటి, క్రక్కినది వేఱొకటి. అనగా 'చదివినదిశాస్త్రము, సహవాసము సానులతో' నన్నట్లు "చదువునకును ఆచరణమునకును, సంబంధము లేదు" అను అర్ధమున ఇది ఉపయోగించబడును.

✦ **అపంథానంతు గచ్ఛంతం సోదరోపి విముంచతి**

పెడదారినిబోవు వానిని సోదరుడు గూడ విడుచును.

- **అపధన్వంతరివైద్యః కింకరోతి గతాయుషి**
  ధన్వంతరి వచ్చినను మరణించిన వానిని బ్రతికించగల్గునా?
- **అపయశోయద్యస్తికిం మృత్యునా**
  అపకీర్తి యుండగా చావేల.
- **అపృచ్ఛోత్తరన్యాయము**
  అడుగకుండ జవాబు చెప్పుట.
- **అపృష్టోపిశుభం బ్రూయాత్**
  అడుగకుండ గనే శుభమును చెప్పవలయును.
- **అపృష్టోహితంవదేత్**
  అడుడకుండగనే హితమును చెప్పవలయును.
- **అప్రసక్తనిషేధన్యాయము**

వెనుకటి గ్రంథమువలన ఏదేనా ఒకటి సంబంధములేని స్థలమందుగూడ ప్రసక్తించినపుడు దానిని నిషేధింప వలయునుగాని ప్రసక్తించనిది నిషేధింప గూడదు. ఎట్లన "ప్రాతః కాలంబున పువ్వులు వికసించును." అనువాక్యముచే ఎల్లపూవులు వికసించుట చెప్పగా కలువపువ్వులకు గూడ వికాసము ప్రసక్తించినది. కావున కలువలు వికసింపవని నిషేధింపవలయును. ఇది ప్రసక్త నిషేధము. చీకటి తెల్లగా ఉండదు. అని చెప్పుట అప్రసక్త నిషేధము అనురీతి.

- **అభావే విరక్తి**
  లేనప్పుడు విరక్తి కలుగును. అందని ద్రాక్షపుల్లన వలె.
- **అభ్యాగతస్వయం విష్ణుః**
  అతిథి, స్వయముగా విష్ణువేయనుట.
- **అభ్ర మయూర న్యాయము**
  మేఘమును చూచిన నెమలికి సంతోషము.
- **అభ్రష్ట న్యాయము**
  తనకు ఉచితమైన ధర్మమువలన చలింపకయుండుట.
- **అరణ్యచంద్రికా న్యాయము**
  "అడవిగాచిన వెన్నెల" అనగా ప్రయోజనము లేదని భావము.

✦ **అరుణ్యరుదిత న్యాయము**

అడవి నేడ్చుచున్న వారినాదరించి ఓదార్చు వారుండరు.

✦ **అరుంధతీ ప్రదర్శన న్యాయము**

సులభ ముగ గ్రహింపరాని సూక్ష్మ వస్తువును తెలుప వలసిన యెడల ముందు దాని నంటియున్న స్థూల వస్తువును తెలిపి అది తెలిసిన పిమ్మట సూక్ష్మ వస్తువును తెలుపుట. అరుంధతిని చూపువారు తొలుదొల్త అరుంధతిని చూపక ముందుగా దాని యంచున నుండు పెద్ద నక్షత్రమును జూపి తరువాత కనుపింపకున్నను "అదిగో అరుంధతి యని" చూపుదురు. నిర్గుణబ్రహ్మమును ఉపాసించుటకు ముందు సగుణ బ్రహ్మమును ప్రతిమార్చారూపముల నర్చించి అందు మనస్సు స్థిరపడిన పిమ్మట అవ్యక్తబ్రహ్మమును ఉపాసింప వలయు ననురీతి.

✦ **అర్థతఃపురషో నారీ యానారీ సార్థతః పుమాన్**

పురుషుడు ధనములేమిని స్త్రీ యగును. స్త్రీ ధనము కలిమిని పురుషుడగును.

✦ **అర్థత్యాగసుఖ న్యాయము**

ధనము ఖర్చుచేసిన సుఖమున్నదనురీతి.

✦ **అర్థవైశస న్యాయము**

కోళ్ళ సంతతిని మాంసమును కోరువాడు కంఠమును మాత్రము ఖండించి ఉదరభాగమును మిగిల్చిన విధము (ఎలుకల బాధ తొలగించుటకై ఇంటికి చిచ్చుపెట్టినవాని అవివేకమువలెనె).

✦ **అర్థస్య పురుషో దాసో దాసస్త్వర్థోనకస్యచిత్**

పురుషుడు ధనదాసుడగును, ధన మెవ్వరికిని దాసత్వమొనర్పదు.

✦ **అర్థాతురోనగణయత్యపకర్షదోషమ్**

ధనాశగలవాడు అవమానమును పరిగణింపడు.

✦ **అర్థజరతీ(య) న్యాయము**

శరీరమందు కొంతభాగమున ముసలితనమును, కొంతభాగమున పడుచునతమునుగల స్త్రీ ఉండదను రీతి.

✦ **అలంకృతశిరచ్ఛేదన్యాయము**

ఒళ్ళంతయు అలంకరించి తల తెగవేయుట, అట్టి వాని కలంకారమేల ?

✦ **అలమున్మత్త వచసి కావ్యదూషణోద్భావనేన**

ఉన్మత్త ప్రలాపమునందు కావ్య దూషణముల నెత్తిచూపించి యేమి ప్రయోజనము.

✦ **అలాతపిశాచ న్యాయము**

కొఱవిదయ్య మనుటయే గాని చూచినవారు లేరనురీతి.

✦ **అలాబూపాషాణ న్యాయము**

రాతితో పుట్టిన అనపకాయ రాతినెఱియ ఎట్లుండెనో అట్లే పెరుగుననురీతి.

✦ **అల్పవిద్యోమహాగర్వః**

కొద్ది విద్యగలవాడు గర్వియగును.

✦ **అల్పారంభః క్షేమకరః**

పెద్దయెత్తున కార్యమారంభింపక అలతిగా పూనుట మేలు.

✦ **అవశ్యం పితురాచారః**

పూర్వీకులు అచరించిన దానిని తప్పక ఆచరింప వలయును.

✦ **అవశ్యమనుభోక్తవ్యం కృతంకర్మశుభాశుభమ్**

తానుచేసిన మేలయినట్టియు కీడైనట్టియు కర్మముఖ్యముగా ననుభవింపదగినది. ఉదా – **"అవశ్యమనుభోక్తవ్యం కృతంకర్మశుభాశుభ"** అన్నట్లు పూర్వరజన్మంబున చేసినపుణ్యపాప ఫలంబులు వెంబడిని జీవులను నంటియుండి సుఖ దుఃఖంబు అనుభవింపజేయును."

✦ **అవినాభావసంబంధ న్యాయము**

ఒకదానినొకటి సంబంధించి యుండుట. కుండకు మట్టికి వలెనను రీతి.

✦ **అవ్యాపారవ్యాపార న్యాయము**

కూయుచున్న గాడిదె మేయుచున్న గాడిదెను చెఱచననురీతి.

✦ **అశక్తోఽహంగృహారంభేశక్తోఽహగృహభంజనే**

ఇల్లుకట్టించుటకు నాకు శక్తిలేదుగాని ఇల్లుపడుగొట్టుటకు సమర్థుడనేనన్నట్లు దుష్టుడు మేలు చేయుటకు సిద్ధపడడుగాని కీడుచేయుటకు సిద్ధమగును.

✦ **అశాంతస్యకుతస్సుఖం**

శాంతములేని వానికి సుఖములేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Samskruta+Nyayalu+Suktulu](http://kinige.com/book/Samskruta+Nyayalu+Suktulu)**

* * *